క్లుప్తంగా

లెనిన్ బాటలో ముందుకు సాగుదాం



సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

ఏలూరు (టూటౌన్): రష్యాలో జారు చక్రవర్తి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని, ప్రజలను చైతన్యపర్చి విప్లవం సాధించిన మార్క్సిస్ట్ మహోపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ విప్లవ స్ఫూర్తితో ముందుకు సాగాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. లెనిన్ శత వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. కారల్ మార్క్స్, ఏంగిల్స్ రూపొందించిన కమ్యూనిస్టు సిద్ధాంతం వెలుగులో రష్యాలో విప్లవాన్ని సాధించడానికి లెనిన్ చేసిన కృషి అమోఘమన్నారు. ప్రజలే చరిత్ర నిర్మాతలని లెనిన్ నిరూపించారని గుర్తుచేశారు. భూగోళంపై మొట్టమొదటి సోషలిస్టు రాజ్యాన్ని స్థాపించిన ఘనత లెనిన్‌దేనని చెప్పారు. దేశంలో మోదీ, షాల ఫాసిస్టు పాలనకు వ్యతిరేకంగా ప్రజలు సమైక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకి నాని, సీఎల్‌సీ జిల్లా ప్రధాన కార్యదర్శి కేవీ రత్నం మాట్లాడారు. సభలో ఐఎఫ్‌టీయూ నాయకులు ఎం.నాగరాజు, డి.వీరనాయుడు, గడసాల వెంకటరమణ, నూకరాజు, పల్లి గంగారాజు, కె.చిట్టయ్య, పీడీఎస్‌యూ నాయకులు ఎం.క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి సన్నిధిలో భారీగా అన్న సమారాధన



అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న దృశ్యం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్రరావు పేట వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన స్వామి వారి త్రిసప్తాహ బ్రహ్మోత్సవాల ముగింపును పురస్కరించుకుని శనివారం స్వామి వారి సన్నిధిలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఉదయం స్వామి వారికి సుప్రభాత సేవ, నిత్యార్చనల అనంతరం భక్తుల గోత్రనామాలతో అష్టోత్తర పూజలు చేశారు. స్వామి వారికి విశేష అలంకరణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాదవితరణ చేశారు. మధ్యాహ్నం సుమారు 3 వేల మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటుచేశారు. ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ తోలేటి శ్రీనివాస్, ట్రస్టీలు భక్తులకు సౌకర్యాలు కల్పించారు. కార్యక్రమాలను కార్యనిర్వహణాధికారి సన్యాసిరావు పర్యవేక్షించారు.

అచ్చమ్మ తల్లి ఆలయానికి రూ.25 లక్షల విరాళం

దెందులూరు: గాలాయగూడెం అచ్చమ్మ పేరంటాలమ్మ తల్లి ఆలయానికి భక్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన మణికంఠ కన్‌స్ట్రక్షన్ అధినేత గంటా కోటేశ్వరరావు, అచ్చమ్మ దంపతులు రూ.25 లక్షలు విరాళం ఇచ్చారు. దీంతో వీఆర్వో విష్ణు ఇంటి వద్ద నుంచి అమ్మవారి ఆలయం వరకు అర కిలోమీటరు మేర తారు రోడ్డు నిర్మిస్తున్నారు. శనివారం సర్పంచ్ చిలకా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి భక్తుల సౌకర్యానికి ఇప్పటి వరకు గంటా దంపతులు రూ. 50 లక్షలకుపైగా నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు చేశారన్నారు. మరోసారి వారి సహాయంతో రూ.25 లక్షలు వెచ్చించి రోడ్డు నిర్మించడం అభినందనీయమన్నారు. అనంతరం దాతలను సర్పంచ్ ఆలయ కమిటీ సభ్యులు సత్కరించారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

దెందులూరు: ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య, భద్రత కోసం ఆరోగ్యశ్రీ పరిధిని రూ.25 లక్షల పరిధి పెంచిన ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలందరి గుండెల్లో ఎప్పుడూ నిలిచి ఉంటారని వైఎస్సార్ సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. శనివారం శ్రీరామవరంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అక్కినేని శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ కనుమూరి సావిత్రి, వైఎస్సార్ సీపీ నాయకులు ఆళ్ళ సత్యనారాయణ, వార్డు మెంబర్లతో కలిసి గ్రామ ప్రజలకు కొత్త ఆరోగ్యశ్రీ కార్డులను అందజేశారు.

సేంద్రియ సాగు విధానం పరిశీలన

పెదవేగి : మండలంలోని అమ్మపాలెంలో ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేయడానికి బంగ్లాదేశ్ బృందం శనివారం గ్రామంలో పర్యటించడం ఎంతో ఆనందదాయకమని వ్యవసాయ శాఖ జేడీ రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదవేగి మండలంలో ప్రకృతి వ్యవసాయం విధి విధానాలను పరిశీలించి, ఇదే తరహాలో పంటలను పండించేందుకు అధ్యయనం చేయడానికి బంగ్లాదేశ్ బృందం అమ్మపాలెంలో పర్యటించింది. పండిస్తున్న పంటలు, ప్రకృతి వ్యవసాయ విధానాలను ఆ బృందానికి స్థానిక రైతులు వివరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం, ప్రకృతి వ్యవసాయం డీపీఎం బి తాతారావు, వ్యవసాయ శాఖ అధికారి ప్రియాంక, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు రాజ్యాంగం కల్పించిన హక్కు

- ఏలూరు నగరంలో ఓటింగ్ శాతం పెరగాలి
- జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్



స్వీప్ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



కార్యక్రమంలో పాల్గొన్న మెప్మా గ్రూపు సభ్యులు

ఏలూరు(మెట్రో): ఓటు భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో శనివారం నగరంలోని మెప్మా గ్రూపుల మహిళలతో ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై నిర్వహించిన స్వీప్ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని చెప్పారు. ప్రజాస్వామ్యానికి దిక్సూచి అయిన ఓటును వినియోగించుకోవడం ప్రజల ప్రథమ కర్తవ్యమని తెలిపారు. జిల్లాలో గత ఎన్నికల్లో 86 నుంచి 88 శాతం ఓట్లు పోలైనప్పటికీ ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 67 శాతం మాత్రమే పోలింగ్ నమోదైందన్నారు. ఈ విడత పోలింగ్ కనీసం 80 శాతం ఉండేలా ఓటర్లను చైతన్యం పరచాల్సిన అవసరం ఉందని చెప్పారు. పరిశ్రమలు, వాణిజ్య సంస్థల్లో పనిచేసే కార్మికులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు వారికి పోలింగ్ రోజున వెసులుబాటు ఇచ్చేలా యజామాన్యాలతో సంప్రదించాలని ఆదేశించారు. జనసంద్రత ఉన్న కాలనీల్లో ప్రతినిధులతో మాట్లాడి అక్కడ నివశిస్తున్న ప్రజలు ఓటు హక్కు వినియోగించుకొనేలా చైతన్య పరచాలని, ఈ విషయంలో స్వయం సహాయక సంఘ సభ్యులకు కూడా తెలియజేయాలని అన్నారు. జనవరి 22న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నట్లు చెప్పారు. ఈ జాబితాలను ప్రతి పోలింగ్ కేంద్రం వద్దా ప్రదర్శించాలని, ఓటర్లు తమ పేర్లు ఏ పోలింగ్ కేంద్రంలో ఉన్నదీ లేనిదీ పరిశీలించుకోనేందుకు వీలవుతుందని తెలిపారు. చనిపోయిన వారిపేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించడం ద్వారా కూడా పోలింగ్ శాతంలో మార్పు ఉంటుందని, కొత్తవారిని నమోదుకు అవకాశం ఉంటుందని చెప్పారు. సమావేశంలో మెప్మా పీడీ బి.ఇమ్మానియేల్, నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు డస్ట్‌బిన్ల పంపిణీ



డస్ట్‌బిన్స్ అందించిన ఈఓపీఆర్డీ సరళకుమారి

ఏలూరు రూరల్: గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రూ.14 లక్షల విలువైన 20 వేల ప్లాస్టిక్ డస్ట్‌బిన్స్ సరఫరా చేసిందని ఈఓపీఆర్డీ ఎం సరళకుమారి తెలిపారు. శనివారం ఉదయం ఏలూరు మండల పరిషత్ కార్యాలయానికి వ్యాన్‌లో తీసుకొచ్చిన డస్ట్‌బిన్స్‌ను గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు అందజేశారు. ఈ సందర్భంగా సరళకుమారి మాట్లాడుతూ ప్రతి కుటుంబానికీ నీలం, పచ్చ రంగు డస్ట్‌బిన్స్ రెండు ఉచితంగా అందిస్తామన్నారు. ప్రజలు తడి, పొడి చెత్త వేరుచేసి డస్ట్‌బిన్స్‌లో నింపి పారిశుధ్యం సిబ్బందికి అందించాలని కోరారు. తడిచెత్తను శాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యార్డ్స్‌కు తరలించి కంపోస్ట్ తయారు చేస్తారని, పొడి చెత్త ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ మరింత సులువు అవుతుందని తెలిపారు. ప్లాస్టిక్ రీసైకిలింగ్‌కు ఉపయోగపడుతుందన్నారు. మాదేపల్లి సర్పంచ్ ప్రభుదేవ్, కార్యదర్శి రవీంద్ర, వైఎస్సార్ సీపీ నాయకులు వర్రీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సంతాన వేణుగోపాల స్వామికి అభిషేకాలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక తూర్పువీధి సంతాన వేణుగోపాలస్వామి దేవస్థానంలో స్వామి వారి జన్మనక్షత్రమైన రోహిణి నక్షత్రం సందర్భంగా ఆదివారం స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సుగంధ ద్రవ్యాలతో జలాభిషేకం నిర్వహిస్తామని అర్చకులు పేర్కొన్నారు. స్వామి వారికి సహస్ర తులసిదళాలతో నామార్చన, నీరాజన మంత్రపుష్పాలు సమర్పించి తీర్థ ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. సాయంత్రం ఆరు గంటలకు ఇస్కాన్ ఏలూరు శాఖకు చెందిన తేజోమయ దాస్ బృందం ఆధ్వర్యంలో స్వామి వారి శ్రీవారి నామసంకీర్తన కార్యక్రమం, ఏకాదశి పర్వదినం సందర్భంగా శేష వాహనంపై ప్రాకారోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సోమవారం అయోధ్య రామాలయంలో విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ఉదయం స్వామి వారి శ్రీరామావతార దర్శనం ఉంటుందని, సాయంత్రం దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
ఎడిబి హనుమాన్‌జంక్షన్ బ్రాంచి, బాపులపాడు, కృష్ణా జిల్లా

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.22-02-2024

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (2002 చట్టంలోని 54) మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ సైట్ https://www.mstcecommerce.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ సంబూరి శ్రీనివాస సరేంద్ర కుమార్, తండ్రి: యస్. బోసుబాబు, ఫ్లాట్ నెం.501, నారాయణ గ్రాండ్ అపార్ట్‌మెంట్, శాంతి నగర్ 15వ లైను, ఏలూరు, ఏలూరు జిల్లా.
హెచ్‌యల్ అకౌంట్ నెం: 40514065604
బకాయి మొత్తం: ది.20-03-2023 నాటికి రూ.41,15,127/- మరియు తదుపరి చెల్లించవలసిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా.
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ సంబూరి శ్రీనివాస సరేంద్ర కుమార్, తండ్రి: యస్. బోసుబాబు
స్థిరాస్తి వివరము: ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, మాదేపల్లి గ్రామ పంచాయితి, డోర్ నెం.3-25, ఆర్‌యస్ నెం.102/1లోని 217 చ॥గ॥ల విస్తీర్ణములో గ్రౌండు మరియు మొదటి అంతస్తులు కలిగిన భవనము శ్రీ సంబూరి శ్రీనివాస సరేంద్ర కుమార్, తండ్రి: యస్. బోసుబాబు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.10938/2021, తేది:21-10-2021, ఏలూరు యస్ఆర్ఓ., ఏలూరు జిల్లా, హద్దులు: తూర్పు: చవకుల లావణ్య గారి స్థలం, దక్షిణం: కాలువ దారి, పడమర: వెండర్స్ యొక్క మిగిలిన ఆస్తి, ఉత్తరం: దారి స్థలం.

రిజర్వు ధర: రూ.35,00,000/- ధరావత్తు: రూ. 3,50,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 22-02-2024 మ॥ గం॥ 12.00 ల నుండి మ॥ గం॥ 1.00 వరకు

సొమ్మును సమర్పించుటకు Banker A/c No.37608344927, IFSC Code:SBIN0004700, Name of the Bank SBI, ADB Hanumanjunction Branch, Krishna District, వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.mstcecommerce.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.

తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలంలో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ యంయస్‌టిసి లిమిటెడ్, టోల్ ఫ్రీ నెం: 033-22901004 వారి వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.7032910901, ఇ-మెయిల్ ఐడి: sbi.04700@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ: M/s. DRS Associates, మొబైల్ నెం:9014758586 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం : హనుమాన్‌జంక్షన్
తేది : 20-01-2024

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

ముగిసిన ఆడుదాం ఆంధ్ర పోటీలు



కబడ్డీ విజేత జాలిపూడి జట్టు



ఖోఖోలో మల్కాపురం బాలికల జట్టుకు ప్రథమం



వాలీబాల్ విజేత చాటపర్రు జట్టు



మహిళల బ్యాడ్మింటన్ విజేత కోటేశ్వరదుర్గాపురం జట్టు



బ్యాడ్మింటన్‌లో మల్కాపురం జట్టుకు ప్రథమం



క్రికెట్ విజేత మల్కాపురం జట్టు

- క్రికెట్, బ్యాడ్మింటన్, ఖోఖోలో మల్కాపురం జట్ల జయకేతనం
- వాలీబాల్‌లో చాటపర్రు, కబడ్డీలో జాలిపూడి విజయం

ఏలూరు రూరల్: ఆడుదాం ఆంధ్ర ఏలూరు రూరల్ మండల స్థాయి ఆటల పోటీలు శనివారం ముగిశాయి. 11 రోజుల పాటు హోరాహోరీగా సాగిన ఈ పోటీల్లో యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పోటీలు కొనసాగాయి. ఈ నెల 10 నుంచి 15 గ్రామాల్లోని 11 సచివాలయాల జట్లు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడాంశాల్లో తలపడ్డాయి. ఎంపీడీఓ బి.ప్రణవి పరివేక్షణలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పోటీలు నిర్వహించారు. మల్కాపురంలో ఖోఖో, మాదేపల్లి జెడ్పీ పాఠశాలలో కబడ్డీ, బ్యాడ్మింటన్ గుడివాకలంక, చాటపర్రులో వాలీబాల్, సర్ సీఆర్ఆర్ కళాశాల ఆవరణలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. శనివారం శ్రీపర్రు సచివాలయం జట్టు, చాటపర్రు సచివాలయం జట్టు మధ్య చాటపర్రు జెడ్పీ పాఠశాల ఆవరణలో వాలీబాల్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్‌లో చాటపర్రు సచివాలయం జట్టు విజయం సాధించింది. బాలికల విభాగంలో మల్కాపురం జట్టు ఖోఖో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. బ్యాడ్మింటన్‌లో కోటేశ్వరదుర్గాపురం జట్టు మొదటి స్థానం సాధించింది. కబడ్డీ విభాగంలో జాలిపూడి బాలికల జట్టు జయకేతనం ఎగరేసింది. పురుషుల విభాగంలో మల్కాపురం బ్యాడ్మింటన్ జట్టు విజేతగా నిలవగా, వాలీబాల్ అంశంలో చాటపర్రు జట్టు ప్రథమ స్థానంలో నిలిచింది. క్రికెట్‌లో మల్కాపురం పురుషుల జట్టు ప్రథమ స్థానం సాధించింది. మొత్తంగా మండల స్థాయిలో ఐదు క్రీడాంశాల్లో ప్రథమ స్థానంలో నిలిచిన జట్లు దెందులూరు నియోజకవర్గ స్థాయిలో పోటీల్లో పాల్గొననున్నాయి. ఏలూరు నగరంలో పోటీలు మరో నాలుగు రోజులు కొనసాగనున్నాయి. శనివారం క్రికెట్‌లో సెమీఫైనల్ మ్యాచ్‌లు నిర్వహించారు.

ఏలూరులో అయోధ్య రాముని సంబరాలు



సమావేశంలో మాట్లాడుతున్న అంబికా కృష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ కృష్ణారెడ్డి

ఏలూరు టౌన్: అయోధ్య మందిరంలో రాముని ప్రాణప్రతిష్ఠ నేపథ్యంలో ఏలూరు రౌండ్ టేబుల్, హిందూ సంఘాల ఐక్యకార్యాచరణ సమితి, అంబికా గ్రూప్ సంస్థల ఆధ్వర్యంలో స్థానిక రామకోటిలోని రామాలయంలో అయోధ్య రాముని సంబరాలు నిర్వహించనున్నట్లు అంబికా గ్రూప్ సంస్థల అధినేత అంబికా కృష్ణ, రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. ఏలూరు రెడ్‌క్రాస్‌లో శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. అంబికా కృష్ణ మాట్లాడుతూ సోమవారం సాయంత్రం ఏలూరు పెద్ద వంతెన నుంచి మేళతాళాలతో, తీన్మార్‌డప్పులతో, కోలాటాలతో రాముని భారీ ఊరేగింపు రామకోటి వరకు నిర్వహిస్తామన్నారు. భక్తులందరూ పాల్గొనాలని కోరారు. రెడ్‌క్రాస్ చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా ఏలూరు నగరంలో సంబరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సమావేశంలో అంబికా సుదర్శన్, మడుపల్లి రత్నాకర్, పి.కిషోర్, కనిగొళ్ల సుధీర్, జీఎస్‌వీ అమరేంద్ర, విశ్రాంత తహసీల్దార్ కేబీ సీతారామ్ తదితరులున్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు



సొంగా సందీప్

ఏలూరు (టూటౌన్): ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తోన్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ చింతలపూడి నియోజకవర్గ నాయకుడు, లీడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్ అన్నారు. శనివారం ఏలూరులోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అందించే సంక్షేమాన్ని చూసి తట్టుకోలేని ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం వారి సంస్కార హీనతకు నిదర్శనమన్నారు. రూ.400 కోట్లకు పైగా నిధులు వెచ్చింది భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మహాశిల్పాన్ని ఏర్పాటు చేసి సామాజిక న్యాయం చేస్తుంటే టీడీపీ నాయకులు విమర్శలు చేయడం తగదన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం ఖాయమని, వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో దళితులకు రాజ్యాధికారం కల్పించడం తథ్యమని అన్నారు. దళితులకు రాష్ట్ర కేబినేట్‌లో హోంశాఖ, పురపాలక శాఖలు ఇచ్చిన ఘనత, సామాన్యులకు సీట్లు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. ఇతర పార్టీల్లో నోట్లకు సీట్లను అమ్ముకుంటున్నారని ఎద్దేవా చేశారు. చింతలపూడి నియోజకవర్గంలో ప్రతిపక్షంలో సీట్ల కోసం అనేక మంది పోటీ పడటం, ఎన్నికలైన తర్వాత వారివారి స్థానాలకు వెళ్లిపోవాల్సిందేనని సందీప్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో చింతలపూడిలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.

ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి ప్రియ

ఏలూరు (టూటౌన్): ఐద్వా 2024 సంవత్సర క్యాలెండర్‌ను ఏలూరు దిశ పోలీస్ స్టేషన్ ఎస్సై క్రాంతి ప్రియ శనివారం ఆవిష్కరించారు. స్థానిక పవరుపేటలోని ఐద్వా జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో క్రాంతిప్రియ మాట్లాడుతూ నిత్యం మహిళల సమస్యలపై పోరాడుతోన్న ఐద్వా సేవలు అభినందనీయమన్నారు. మహిళల సమస్యలపై చేస్తున్న కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని చెప్పారు. ఐద్వా కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగించాలని ఆమె సూచించారు. ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.హైమావతి, ఎ.శ్యామలారాణి మాట్లాడుతూ రోజు రోజుకు మహిళలపై దాడులు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు రామలక్ష్మి, విజయ, ఉదయ కుమారి, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

హిట్ అండ్ రన్ జీఓ రద్దు చేయాలి



ఆందోళన చేస్తున్న డ్రైవర్లు

ఏలూరు (టూటౌన్): ప్రమాదాలకు డ్రైవర్లే కారణమంటూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన హిట్ అండ్ రన్ జీఓను రద్దు చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్ చేసింది. స్థానిక కలపర్రు టోల్‌గేట్ సమీపంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం డ్రైవర్లు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి జె.గోపి మాట్లాడుతూ హిట్ అండ్ రన్ జీఓను, పదేళ్ల జైలు, రూ.10 లక్షలు జరిమానా విధిస్తామంటూ చేసిన భారతీయ న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. జీడీపీలో 11 శాతం వాటా కలిగిన రవాణా రంగంలో పనిచేసే డ్రైవర్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ డ్రైవర్స్ యూనియన్ నాయకులు అభి, నాగేంద్ర, ఎండి రఫీ, కె.నాగరాజు, జి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

